క్లుప్తంగా

సివిల్ ఎస్సైగా సచివాలయ మహిళా కానిస్టేబుల్ ఎంపిక



ఎస్సై పోస్టుకి ఎంపికైన గుదే దివ్య దుర్గ

కొయ్యలగూడెం: సివిల్ ఎస్సై పోస్టుకి సచివాలయ మహిళా కానిస్టేబుల్ ఎంపికైనట్లు ఎస్సై జీజే విష్ణువర్థన్ గురువారం పేర్కొన్నారు. కన్నాపురం గ్రామానికి చెందిన గుదే దివ్య దుర్గ పరింపూడి సచివాలయంలో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గత అక్టోబర్ 14 , 15 తేదీలలో నిర్వహించిన ఎస్సై రాత పరీక్షలలో పాల్గొని ప్రతిభ కనబరిచి ఎస్సై పోస్టుకు ఎంపికైంది. దివ్య ఎస్సైగా ఎంపికై తమ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది అని పీఏసీఎస్ అధ్యక్షుడు కొండపల్లి శివాజీ పేర్కొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థికి కాంస్య పతకం



విద్యార్థి బి.చైతన్యను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాద్‌బాబు తదితరులు

జంగారెడ్డిగూడెం: స్థానిక ఛత్రపతి శివాజీ త్రిశతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకామ్ మొదటి సంవత్సరం చదువుతున్న బి.చైతన్య ఈ నెల 21న జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో 8 కిలోమీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ప్రసాద్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో విద్యార్థి చైతన్యతోపాటు శిక్షణ ఇచ్చిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నిట్టా వినయ్‌కి అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రపర్వం.. శ్రీవారి గ్రామోత్సవం



తొళక్క వాహనంపై క్షేత్ర పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు

ద్వారకాతిరుమల: ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు తొళక్క వాహనంపై క్షేత్ర పురవీధుల్లో గురువారం ఊరేగారు. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి నిర్వహించిన ఈ ఉత్సవం భక్తులకు నేత్రపర్వమైంది. ముందుగా ఆలయంలో శ్రీవారు, అమ్మవార్లు, గోదాదేవి ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఉంచి అర్చకులు విశేష పూజలు జరిపారు. ఆ తరువాత మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్చరణలు, గజ, అశ్వ సేవల నడుమ స్వామివారి గ్రామోత్సవం క్షేత్ర పురవీధుల్లో అట్టహాసంగా సాగింది. అనంతరం స్థానిక ధనుర్మాస మండపంలో స్వామి, అమ్మవార్లకు అర్చకులు విశేష పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జంగారెడ్డిగూడెం: స్థానిక మెట్టపై గల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బైపాస్ రోడ్డులో హెచ్‌టీ విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేస్తున్న కారణంగా పట్టణ పరిధిలోని కాలేజ్ రోడ్డు, ఉప్పలమెట్ట, ప్రభుత్వ ఆసుపత్రి, డాంగేనగర్, జేపీ సెంటర్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు.

పార్టీ గెలుపునకు కృషి చేస్తా

బుట్టాయగూడెం: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన కొల్లూరి దినేష్ గురువారం ఎమ్మెల్యే తెల్లం బాలరాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో యువజన విభాగంలో జాయింట్ సెక్రటరీ పదవిలో నియమించిన సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

24 నుంచి మద్ది క్షేత్రంలో హనుమద్ వ్రతం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి క్షేత్రంలో ఈనెల 24 నుంచి 26 తేదీ వరకు హనుమద్ వ్రతం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని, ఈమేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో ఆకుల కొండలరావు గురువారం తెలిపారు. 24వ తేదీ ఉదయం హనుమద్ హోమానికి అగ్ని ప్రతిష్ఠాపన చేసి పూజా కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. 26వ తేదీన హనుమద్ దీక్షాధారుల మహాపూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుందన్నారు. దీక్షాధారులు స్వామి వారికి సమర్పించిన ఇరుముడి నారికేళాలు స్వయంగా హోమ గుండంలో వేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ ఆస్థానాచార్యులు వేదాంతం రంగ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలోనూ వేడుక



కొయ్యలగూడెం: కన్నాపురంలో వైఎస్సార్ సీపీ నేతలతో కలిసి కేక్ కట్ చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



చింతలపూడి: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా , పార్టీ నాయకులు, కార్యకర్తలు



బుట్టాయగూడెం: కేక్ కట్ చేసి దివ్యాంగురాలైన విద్యార్థినికి తినిపిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

- ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు
- వాడవాడలా కేక్ కటింగ్‌లు, జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు
- సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు

కొయ్యలగూడెం: సంక్షేమ రథసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని ప్రతి కుటుంబం వేడుకలా నిర్వహించుకుంటోందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. గురువారం కొయ్యలగూడెం, కన్నాపురం గ్రామాల్లో పార్టీ శ్రేణుల ఆధ్వర్యం సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలరాజు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సీఎం వైఎస్ జగన్ పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఆయన పుట్టినరోజును ప్రజలు సంబరంలా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మరోమారు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పలు జాతీయ సర్వేలు చెబుతుండడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కొయ్యలగూడెం పీహెచ్‌సీలో రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ తాడిగడప రామకృష్ణ, మాజీ ఎంపీపీ మట్ట సత్తిపండు, పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజు, పార్టీ నాయకులు గంటా శ్రీను, సంకు కొండ, తేలేశ్రీను పాల్గొన్నారు. బయ్యనగూడెం, అచ్యుతాపురం, గవరవరం, పొంగుటూరు, రాజవరం, గంగవరం, యర్రంపేట, వేదాంతపురం, సరిపల్లి గ్రామాల్లో జగన్ జన్మదిన వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

అన్ని రంగాల్లోనూ రాష్ట్రం అభివృద్ధి

చింతలపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం అభిమానులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి యువ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని అన్నారు. పేదల అభివృద్ధిని దష్టిలో పెట్టుకుని సీఎం నవరత్నాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సాదరబోయిన వరలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాటూరి ఏలియ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం, యర్రంపల్లిలో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫైర్‌స్టేషన్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఏఎంసీ చైర్‌పర్సన్ జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం జాయింట్ సెక్రటరీ ఎస్ భరత్ రెడ్డి, పార్టీ దివ్యాంగుల సెల్ రీజియన్ కార్యదర్శి తాటిపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెం మండలంలో...

లింగపాలెం: లింగపాలెంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొఠారు మోహన్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నేతలు కేక్ కట్ చేశారు. తొలుత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సింగగూడెం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు జెడ్పీటీసీ హరినాధరాజు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, పార్టీ నేతల చేతుల ట్యాబ్‌లను అందజేశారు. ధర్మాజీగూడెం, ముడిచర్ల, కలరాయనగూడెం, భోగోలు, అయ్యప్పరాజుగూడెం, కె. గోకవరం తదితర గ్రామల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ ఛైర్మన్ దయాల నవీన్‌బాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మండలపు సాయిబాబు, లింగపాలెం సర్పంచ్ తగరం హేమలత, ధర్మాజీగూడెం, రంగాపురం సొసైటీ ఛైర్మన్‌లు ఉప్పలపాటి వరప్రసాద్, రెడ్డిన శ్రీను, పార్టీ మండల ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, మండలం సచివాలయాల కన్వీనర్ అన్నపనేని శాంతారావు, మండలపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్ సీపీకే పట్టం

ద్వారకాతిరుమల: రానున్న సార్వత్రి ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైఎస్సార్ సీపీకే పట్టం కట్టడం ఖాయమని ఎంపీపీ బొండాడ మోహిని ధీమా వ్యక్తం చేశారు. ద్వారకాతిరుమలలో సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మోహిని, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసులతో కలసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజబాబు కేక్‌ను కట్ చేసి పార్టీ నేతలకు తినిపించారు. ఆ తరువాత ఆటో డ్రైవర్లు జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, అంబటి గాంధి, యిమ్మడి నాగు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, సర్పంచ్ కుంటం స్వర్ణలత, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, చిలుకూరి నాగసుబ్రహ్మణ్యం, తేలు వెంకటేశ్వరరావు, చిలుకూరి వెంకన్న, దూలపల్లి ప్రసాద్, ఉక్కుర్తి వెంకట్రావు, కొల్లి సుబ్బారావు, రుద్ర శివాజీ, బొండాడ సాత్యకిరావు, సీతయ్య, మానుకొండ సుబ్బారావు, గుర్రాల లక్ష్మణ్, బొండాడ వెంకన్నబాబు, అల్లాడ హరేరామకృష్ణ తదితరులున్నారు.

అభివృద్ధికి చిరునామా

జంగారెడ్డిగూడెం: అభివృద్ధికి చిరునామాగా నిలుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ఎప్పటికీ సీఎంగానే ఉండాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, నాయకులు పాల్గొన్నారు. స్థానిక మార్కండేయపురం, గరుడపక్షినగర్, ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీ కో-ఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

బుట్టాయగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్‌లో గురువారం ఘనంగా జరిగాయి. విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంచారు. అలాగే దివ్యాంగురాలైన విద్యార్థికి బాలరాజు కేక్ తినిపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్‌లు మడకం రామలక్ష్మి, పొడియం లక్ష్మి, బన్నే బుచ్చిరాజు, కుంజా వెంకటేశ్వరరావు, ఉయికే బొజ్జి, మాళ్ళి వెంకన్నబాబు, తెల్లం దుర్గారావు, తెల్లం దేవరాజు, దోరేపల్లి త్రిమూర్తులు, తహసీల్దార్ ఎస్.శారాశాంతి, ఎంఈఓ టి.బాబూరావు, హెచ్ఎం ఇరపా గంగాదేవి పాల్గొన్నారు.

పోలవరం రూరల్: పోలవరం మండలంలో జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పంచాయతీ, మండల సమాఖ్య, మండల పరిషత్ కార్యాలయాల వద్ద కేక్‌ను కట్ చేశారు. మొక్కలను నాటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. టీబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సర్పంచ్ పాడుం పుష్ప కేక్‌ను కట్‌చేశారు. జెడ్పీటీసీ కలుం హేమకుమారి, పార్టీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, ఎంపీటీసీలు కాశి ధనలక్ష్మి, యామల శ్రీదేవి, దెగపాటి హరిరామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్‌లు దాకే మంగాయమ్మ, షేక్‌ఫాతిమున్నీసా, సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, ఐటీడీఎస్ డైరెక్టర్ జి.అనిల్‌కుమార్, కొండ్రుకోట సర్పంచ్ పైదా నాగరాజు, ఎస్సీ సెల్ నాయకులు గంటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు: జననేత పుట్టినరోజును పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు కుక్కునూరు ప్రధాన సెంటర్‌లోని మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదిరాజు వెంకన్నబాబు, గంగుల రమణారెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదల అభివృద్ధి

కామవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనతోనే పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. గురువారం మండలంలో సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా ముందుగా కొత్తూరు బస్టాండ్ ఎదురుగా గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ నానాది సాగర్ ఆధ్వర్యంలో గ్రామంలోని వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు అందజేశారు. అనంతరం తాడిచర్ల జగనన్న కాలనీ సమీపంలో రూ.5 కోట్ల నిధులతో 33 కేవీ, 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీఈ రాధాకృష్ణ, ఏడీ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, జిల్లా గ్రీవెన్స్ సెల్ మెంబర్ డాక్టర్ రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేతలు షేక్ మీరా సాహెబ్, నల్లూరు ప్రభాకర్ రావు, బాబురావు, ఇమ్మడి రాంబాబు పాల్గొన్నారు.

పంగిడిగూడెంలో...



ద్వారకాతిరుమల: పంగిడిగూడెం సెంటర్‌లో 50 కేజీల భారీ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: పంగిడిగూడెంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు గ్రామ ప్రధాన కూడలిలో 50 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం హ్యాపీ బర్త్‌డే సీఎం జగనన్నా అంటూ నినాదాలు చేశారు. గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి మహాలక్ష్ముడు, సొసైటీ ఛైర్‌పర్సన్ కిలారపు రుక్మిణినాథ్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ గుమ్మడి శ్రీను, బోరుగడ్డ రాజారావు, క్రీస్తు రాజు, త్రినాథ్, సుధాకర్, నాగు, కుమార్‌బాబు, శ్రీరాములు తదితరులున్నారు.

రాజకీయం అంటే ప్రతి ఒక్కరి అభివృద్ధి



జంగారెడ్డిగూడెంలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్ తదితరులు

జంగారెడ్డిగూడెం: రాజకీయం అంటే వ్యక్తిగత అభివృద్ధికాదు, ప్రతి ఒక్కరి అభివృద్ధి అని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపిస్తున్నారని ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. గురువారం పట్టణంలోని గంగానమ్మ గుడి వద్ద గల దివంగత నేత వైఎస్సార్ కాంస్య విగ్రహం వద్ద, జెడ్పీ హైస్కూల్‌లో, ఉప్పలమెట్ట గురుకుల పాఠశాలలో జగనన్న జన్మదిన వేడుకల్లో ఎంపీ శ్రీధర్ పాల్గొని కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలు బాగుండాలంటే విద్య, వైద్యం పూర్తి స్థాయిలో అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపంచ స్థాయిలో నిలిచేలా విద్యను అందించేందుకు, వారు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గుచూపేలా అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, అలాగే ఉన్నత చదువుల కోసం విదేశీ విద్యాదీవెన, సివిల్స్ కోసం ప్రోత్సాహం వంటి పథకలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తూ దేశంలోనే విజయవంతమైన సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వందనపు సాయిబాల పద్మ, మండవల్లి సోంబాబు, రవాణా శాఖాధికారి కె.విజయరాజు, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీ కోఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి, వైస్‌ఛైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, పట్టణ మండల పార్టీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.



చింతలపూడి: సీఎం జగన్ పుట్టినరోజు పురస్కరించుకుని ఎంపీసీ ఆవరణలో రక్తదానం చేస్తున్న యువత



లింగపాలెం: కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు



ద్వారకాతిరుమల: కేక్‌ను కట్‌చేస్తున్న రాజబాబు, ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నేతలు, అభిమానులు



కుక్కునూరు: ప్రధాన సెంటర్‌లో కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

జగనన్నతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



బుట్టాయగూడెం: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



చింతలపూడి: ట్యాబ్‌లను అందజేస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా



కామవరపుకోట: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రమేష్



టి.నరసాపురం: విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసిన దృశ్యం

బుట్టాయగూడెం: పేద పిల్లల ఉన్నత విద్య అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్‌లో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, ఎంఈఓ టి. బాబూరావు, తహసీల్దార్ ఎస్.శారాశాంతి, హెచ్‌ఎమ్ గంగాదేవి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సర్పంచ్‌లు మడకం రామలక్ష్మి, పొడియం లక్ష్మి, బన్నే బుచ్చిరాజు, కుంజా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: కన్నాపురం జెడ్పీ హైస్కూల్లో గురువారం ఎంఈఓ జె.సురేష్ బాబు ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, సర్పంచ్ ఉప్పల పద్మావతి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొండపల్లి శివాజీ, ఉందుర్తి శ్రీను, కాటుపోయిన సురేష్, సొంగ రాకేష్, ఎండి హాజీ భాషా, దూలపల్లి కాంతారావు పాల్గొన్నారు.

ప్రపంచం గర్వించాలి

చింతలపూడి: ప్రపంచం గర్వించేలా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను అగ్రస్థానంలో నిలబెట్టడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అహర్నిశలూ కష్టపడుతున్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. హైస్కూల్ హెచ్‌ఎం డా సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎలీజా పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి జ్ఞానారెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మండలపు సాయిబాబు, సర్పంచ్‌లు తాండ్ర రామకృష్ణారావు, యడ్ల మోహన్‌రావు, కె యువరాజు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

కామవరపుకోట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ కడిమి రమేష్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. చింతలపూడి ఏఎంసీ మాజీ ఛైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, సర్పంచ్‌లు పొన్నాల అనిత, కరిపోతు అనూష, వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజ, రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ చిక్కుళ్ళ శ్రీన, విద్యాశాఖ అధికారులు, డి.సుబ్బారావు, చిన్నం ప్రశాంత్ కుమార్,హెచ్ఎం రామసుందరి పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

టి.నరసాపురం: స్థానిక జెడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనురాజు, జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ధారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, దేవరపల్లి ముత్తయ్య, సహకార సంఘం ఛైర్మన్ పిన్నమనేని చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర

జంగారెడ్డిగూడెం: మళ్లీ జగనన్నే సీఎం కావాలని కోరుతూ మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం పట్టణం నంచి గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయం వరకు గురువారం మహా పాదయాత్ర నిర్వహించారు. తొలుత గంగానమ్మ గుడి వద్ద గల దివంగత నేత వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. పాదయాత్రను ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు హారతులు పట్టి స్వాగతం పలికారు. గుర్వాయిగూడెంలో సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎంపీటీసీ కొయ్య రమాదేవిలతో కలిసి అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్‌ను కట్ చేశారు. మద్ది దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన్ను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వందనపు సాయిబాల పద్మ, మండవల్లి సోంబాబు, రవాణా శాఖాధికారి కె.వి జయరాజు, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీ కోఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి, వైస్‌ఛైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు చిటికెల అచ్చిరాజు, వామిశెట్టి హరిబాబు, గురజాల పార్థసారథి పాల్గొన్నారు.

ఓట్లు అడిగే దమ్ము జగన్‌కే ఉంది



రేచర్లలో జరిగిన సభలో పాల్గొన్న ఏలూరు ఎంపీ శ్రీధర్

చింతలపూడి: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల పునరుద్ధరించిన డా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ప్రారంభించి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలు ఉంటే నాలుగున్నర కోట్ల మందికి నేరుగా పథకాలు అందాయని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే దమ్ము, ధైర్యం జగన్‌మోహన్‌రెడ్డికే ఉందన్నారు. ప్రతిపక్షాలు పగటి కలలు కంటున్నాయని, రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అత్యంత భారీ మెజార్టీతో వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోకి రాబోతుందని అన్నారు. తొలుత సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మేడవరపు అశోక్‌బాబు, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ డా రాంబాబు నాయక్, సర్పంచ్ కె శివరామకృష్ణ, రేచర్ల వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.